నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 13 మార్చి 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు



# అమరావతిలో... 13 సంస్థలకు షాక్..!!

అమరావతి రాజధాని నిర్మాణంలో కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో చేసిన విధ్వంసాన్ని అంచనావేస్తోంది. అయితే కోటవి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచిన అమరావతి పనులు మందకొడిగా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తున్నా ఎందుకు తాత్సారం జరుగుతోందో కూటమి నేతలు చెప్పలేకపోతున్నారు. అమరావతిలో 13 సంస్థలకు భూములు కేటాయించినా నిర్మాణానికి ఆ సంస్థలు ముందుకు రాకపోవడంతో కూటమి ప్రభుత్వం ఒక ప్రక్క ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గతంలో రాజధాని ప్రాంతంలో ఈ 13 కీలక సంస్థలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ క్యాబినెట్ సబ్ కమిటీ ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు 2014-19 మధ్యకాలంలో కొన్ని సమస్యలకు కేటాయించిన భూముల విషయంలో విధి విధానాలను కూడా ప్రభుత్వం మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదిలా ఉండగా రాజధాని నిర్మాణానికి ప్రజల సొమ్ము ఒక్క పైసా కూడా ఖర్చు పెట్ట లేదని. రాష్ట్ర ఆర్థిక మంత్రి అయ్యావుల కేశవ్ ఇటీవల చెప్పటం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 48 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచినట్లు పురపాలక శాఖ మంత్రి వెల్లడించారు. ఇక పనులు ఎలా సాగుతాయి చూడాలి మరి..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **కేబినెట్ సబ్ కమిటీ సంచలన నిర్ణయం**
- **రూ.48 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు**
- **సిఆర్‌డిఏలో ఆమోదం పొందగానే పనులు**
- **అమరావతిలో గతంలో 131 సంస్థలకు భూముల కేటాయింపు**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తయినా ఇంకా అమరావతిలో నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంపై విమర్శలు వస్తున్న వేళ సచివాలయంలో భూకేటాయింపులపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో గతంలో ఇక్కడ భూములు తీసుకున్న 13 సంస్థలకు షాకిచ్చింది. రాజధానిలో గతంలో భూములు తీసుకున్న 13 సంస్థలకు వాటి కేటాయింపులు రద్దు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది..వివిధ కారణాలతో ఈ కేటాయింపుల రద్దుకు సబ్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. అమరావతిలో సంస్థలకు భూముల కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం సుదీర్ఘంగా చర్చించింది. 2014-19 మధ్య కాలంలో అమరావతిలో భూములు కేటాయించిన సంస్థల విషయంలో కొన్ని మార్పులు చేర్పులు చేస్తూ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఈ సంస్థలకు భూముల కేటాయంపులు రద్దయాయి. అమరావతిలో గతంలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. వీటిలో 31 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపులు కొనసాగించాలని నిర్ణయించామన్నారు. మరో రెండు సంస్థలకు గతంలో ఇచ్చిన చోట కాకుండా వేరొక చోట కేటాయింపులు చేస్తూ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. ఇక 16 సంస్థలకు గతంలో కేటాయింపులు చేసిన విస్తీర్ణంలో మార్పులు చేయడంతో పాటు వేరొక ప్రాంతాల్లో కేటాయింపులు చేస్తున్నామన్నారు. ఇక 13 సంస్థలకు వివిధ కారణాలతో భూకేటాయింపులు రద్దుకు సబ్ కమిటీ అంగీకారం తెలిపిందని మంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో మూడు ముక్కలాట ఆడి రాజధానిని పక్కన పడేసిందని, అప్పట్లోనే 43 వేల కోట్లకు విలువైన పనులకు టెండర్లు పిలిచి 9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేసామన్నారు. అయితే వైసీపీ కక్ష సాధింపుతో అమరావతిపై మూడు ముక్కలాట ఆడిందని, .కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి 8 నెలలు పట్టిందని తెలిపారు. 48 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచి ఇప్పటికే ఏజెన్సీలను ఎంపిక మిగతా 3వ పేజీలో



# శ్రీనివాస కల్యాణోత్సవానికి పక్కా ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **వెంకటపాలెంలో టిటిడి ఆధ్వర్యంలో 15న శ్రీవారి కల్యాణం**
- **టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పి సమీక్ష**
- **పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం**
- **అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు ఆదేశం**

తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మార్చి 15 వ తేదిన నిర్వహించే శ్రీనివాస కళ్యాణోత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో బుధవారం టీటీడీ కార్యనిర్వహణ అధికారి జే.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ కార్యనిర్వహణ అధికారి జే.శ్యామల రావు మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు మిగతా 3వ పేజీలో



## కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మరణించిన ఇంజినీరింగ్ విభాగ ఔట్సోర్సింగ్ కార్మికులు కె.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కళ్యాణికి ఎక్స్ గ్రేషియా చెక్ ను బుధవారం కమిషనర్ చాంబర్ నందు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ఇటీవల ఇంజినీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు అనారోగ్య కారణాలతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2 లక్షల చెక్ ను అందించామని తెలిపారు. అలాగే సదరు కార్మికుల కుటుంబాలకు పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరిండెంట్ ని ఆదేశించామని తెలిపారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు బుధవారం కన్నుమూశారు. మండలంలోని పెట్లూరు వారి పాలెం గ్రామ సమీపంలోని సాగర్ కాలవలో ఈ సంఘటన జరిగింది. ఏం రెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న సిహెచ్ తేజ్ కుమార్, ఎన్ఐసీ కళాశాలకు చెందిన గోపీలు సరదాగా ఈతకు వెళ్లారు. కాలువలో నీరు లేకపోవడంతో గుంతలోకి దిగారు. ఎక్కువ లోతు ఉండటంతో, తేజ్ కుమార్, గోపీలు ఈత కొట్టే క్రమంలో ఊపిరాడక చనిపోయారని తెలిసింది.

## పల్నాడులో యువత పోరు విజయవంతం

**నరసరావుపేటలో భారీ ర్యాలీ**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** విద్యార్థులు, యువత పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువత పోరు పల్నాడు జిల్లాలో విజయవంతం అయ్యిందని వైయస్సార్సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయం వద్ద జండా ఎగరవేశారు. జిల్లా నలుమూలల నుంచి నాయకులు అభిమానులు కార్యకర్తలు తరలివచ్చారు. పిన్నెల్లి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి గడిచిన 15 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ దివంగత వైయస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతోందని అన్నారు.. అందుకే వైయస్సార్సీపీ పక్షాన పార్టీ శ్రేణులు మాత్రమే కాకుండా వైయస్ జగన్ పాలన, పార్టీ విధానాలతో ఏకీభవించి ఎంతోమంది మేధావులు మాకు అండగా నిలుస్తున్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమానికి స్వచ్ఛందంగా యువత తరలిరావడం చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. 9 నెలల్లోనే ఈ ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన తిరుగుబాటును ఈ ప్రభుత్వం ఎదుర్కొంటోందని అన్నారు. పేదరికంతో విద్యార్థులు చదువులకు దూరమైపోతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటోంది. విద్యాదీవెన, వసతి దీవెనకు గాను గతేడాదికి సంబంధించి రూ. 3,200 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది మరో రూ. 3,900 కోట్లు చెల్లించాలి. మొత్తంగా రూ. 7,100 కోట్లు కావాల్సి ఉండగా బడ్జెట్‌లో కేవలం రూ. 2,644 కోట్లు కేటాయించి చేతులు దులిపేసుకున్నారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ. 3 వేలు చెల్లిస్తామని చెప్పి యువత ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక 9 నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో సైతం పథకం ఊసెత్తలేదన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి విడదల రజిని,, వినుకొండ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి బొల్లా బ్రహ్మ నాయుడు, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి మరియు వివిధ విభాగాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే “యువత పోరు”

- మోసం చేసిన వ్యక్తే పోరుబాటకు పిలుపునివ్వడమా?
- మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మరో జగన్నాటకానికి తెర తీశారని, ఐదేళ్ల పాలనలో యువతను నిండా ముంచేసిన వ్యక్తే నేడు మొసలి కన్నీరు కారుస్తూ నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినా వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో ఎక్కడా స్పందన లేదన్నారు. నాడు వైసీపీ పాలనలో రూ.4,271 కోట్లు ఫీజు, వసతి బకాయిలు పెట్టింది జగన్ ప్రభుత్వం కాదా? 2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారని, దాన్ని జగన్ 9 లక్షల మందికే కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేయడం నిజం కాదా? అని మోహనకృష్ణ నిలదీశారు. 6 లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా... దానిని జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేసింది. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పాడు జగన్... అలాంటి వ్యక్తి ఈ రోజు యువత పోరు పేరుతో మెలోడ్రామాలు ఆడటం దారుణమన్నారు. ఈ మేరకు బుధవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో



మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... “కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచింది జగన్ ప్రభుత్వం కాదా?. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారిమళ్లించి స్వయం ఉపాధి పథకాలు నీరుగార్చారు. రాజకీయ స్వార్థం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లపై దుష్ప్రచారం చేసి వాటిని నాశనం చేసి నిరుద్యోగం పెంచారు. కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టభద్రుల్లో నిరుద్యోగం 24 శాతం జగన్ పాలనలో పెరిగి దేశంలో ఏపీ మొదటిస్థానానికి చేరింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100 నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గంజాయి, డ్రగ్స్‌తో జగన్ పాలనలో యువత భవిత నాశనమైంది.యువత పోరు పేరుతో మరోసారి యువతను మోసం చేసే జగన్నాటకం ఆడుతున్నారు.” అని మోహనకృష్ణ మండిపడ్డారు.

**ఉద్యోగాల కల్పన చంద్రబాబు, లోకేష్‌లతోనే సాధ్యం**

ఉద్యోగాలు కల్పించే సత్తా చంద్రబాబునాయుడు మాత్రమే ఉందని, యువత భవిత లోకేష్‌తోనే సాధ్యమని మోహనకృష్ణ అన్నారు. 2014–19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 12 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారని, 2014లో ఏపీలో ఐటీలో 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండగా.. 2019 నాటికి ఐటీ మంత్రి నారా లోకేష్ 35 వేలకు పెంచారని తెలిపారు. సైబరాబాద్‌లో ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల యువతకు 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి లభించిందన్నారు. నేడు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు జూన్ లోపు చేస్తామని లోకేష్ ప్రకటించారని, 6,100 పోలీసు నియామకాలు చేయబోతున్నామని, 9 నెలల్లోనే 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో రాబోయే రోజుల్లో 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి జరుగుతోందన్నారు. నైపుణ్య గణనకు ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కంపెనీలతో ఒప్పందం జరిగిందని, 2 లక్షల మందికి విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

# విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:.** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో మెరుగైన సమగ్ర త్రాగునీటిని అందించడానికి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్) ద్వారా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటామని, అందుకు తగిన విధంగా పబ్లిక్ హెల్త్, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు డిపిఆర్ లు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో యుఐడిఎఫ్ నిధుల ద్వారా జిఎంసి పరిధిలో త్రాగునీటి సమస్య తీర్చడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజారోగ్య, జిఎంసి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ప్రజారోగ్య ఇంజినీరింగ్ అధికారులు పిపిటి ద్వారా ప్రాథమిక అంచనాలు, ప్రతిపాదనలు చూసిన అనంతరం మాట్లాడుతూ లో భాగంగా గుంటూరు నగర పరిధిలో త్రాగునీటి పథకాల అమలు కోసం రూ.186.42 కోట్లు కేంద్ర నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆయా నిధుల ద్వారా ప్రధానంగా గుంటూరు నగర విలీన గ్రామాలైన గోరంట్ల, టిడ్కో, రాజీవ్ గృహకల్ప సముదాయాలు, రెడ్డిపాలెం, అడవి తక్కెళ్లపాడు, పెద్దపలకలూరు, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు ప్రాంతాలతోపాటు శివారు ప్రాంతాలకు పూర్తి స్థాయిలో త్రాగునీటిని అందించేలా డిపిఆర్ లు సిద్ధం చేయాలని ప్రజారోగ్య శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విలీన గ్రామాల ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తెలుసుకొని, జిఎంసి, ప్రజారోగ్య ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో మెరుగైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రాబోవు కాలంలో పెరిగే జనాభా, నగర విస్తరణను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కొరత రాకుండా ప్రతిపాదనల్లో ఉండేలా చూడాలని సూచించారు. సమావేశంలో జిఎంసి ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ దాసరి శ్రీనివాస్, టిడ్కో ఎస్ఈ ఉమా శంకరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీదంతా డాబు.. కూటమితోనే జాబు

- సీఎం చంద్రబాబుతోనే యువతకు ఉజ్వల భవిత
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఈ రోజున యువత పోరు పేరిట రోడ్డెక్కిన వైసీపీ నాయకులు, కార్యకర్తల చిల్లర రాజకీయాలను చూసి యువత ఛీకొడుతోందని, ఫీజు రీయింబర్స్ మెంట్ పేరిట జగన్ వేసిన పిల్లిమొగ్గలు అందరికీ గుర్తున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం వైసీపీ తలపెట్టిన యువత పోరు సందర్భంగా ఆ పార్టీ నాయకులు చేసిన దుర్మార్గపు వ్యాఖ్యాలను ఎమ్మెల్యే నసీర్ ఖండించారు. మీది డాబు ప్రభుత్వమని, మాది జాబులిచ్చే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను రకరకాల నిబంధనలతో వేధింపులకు గురి చేసిన విషయం విద్యార్థులు మరిచిపోలేదని చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఏనాడైనా సక్రమంగా అందించారని నిలదీశారు. వైఎస్ చంద్రబాబు




నాయుడు ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్ మెంట్ నేరుగా కాలేజీ యాజమాన్యాలకు అందించే వారని, దీంతో విద్యార్థుల హాజరు వంటి అంశాలపై క్రమశిక్షణ ఉండేదని గుర్తు చేశారు. జగన్ పాలనతో పిల్లల ఖాతాల్లోకి రీయింబర్స్ మెంట్ జమ చేయడంతో అటు తల్లిదండ్రులు, ఇటు కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. చివరి సంవత్సరంలో ఫీజు బకాయిల పేరిట ఉత్తుత్తి బటన్ నొక్కి విద్యార్థులను మోసం చేశారని మండిపడ్డారు. 2014–19లో 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్ మెంట్ చేస్తే వైసీపీ పాలనలో కేవలం 9 లక్షల మందికి మాత్రమే, అది కూడా విడతల వారీగా అందించారని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రూ.450 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసింది నిజం కాదా అని నిలదీశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు బకాయిలు చెల్లించిందని వెల్లడించారు. మెడికల్ కాలేజీల పేరిట అవినీతికి పాల్పడిన జగన్.. కనీసం ఒక్క కాలేజీకి కూడా రూపు తీసుకురాలేదని విమర్శించారు. ఇప్పుడు పీపీ మోడ్ లో కాలేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుంటే కడుపు మంటతో ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ చిత్తశుద్ధితో ఉన్నారని, దీని కోసం రూ.6 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు సాధించారని తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి జరిగితేనే ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందనే విషయం తెలియదా అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంతోనే యువత భవిత అని స్పష్టం చేశారు.

# పలు ప్రభుత్వ కార్యక్రమాలపై సిఎస్ సమీక్ష

### పాల్గొన్న కలెక్టర్, అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, కలెక్టర్ల సదస్సు, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, పీ4 సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ పాజిటీవ్ పబ్లిక్ పర్సెప్షన్ లో వివిధ శాఖల ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల మేరకు సంబంధిత ఉద్యోగుల పనితీరు మెరుగుపర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులతో మాట్లాడుతూ కలెక్టర్ల సదస్సుకు సంబంధించి అన్ని శాఖలు రాష్ట్ర స్థాయి కార్యాలయం జారీ చేసిన ఫార్మేట్ లో వివరాలను సిద్ధం చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు విద్యా శాఖ విద్యా సంస్థల్లో, సంక్షేమ శాఖలో హాస్టల్స్, వైద్య ఆరోగ్యశాఖ ఆసుపత్రిలలో తదితర అన్ని శాఖలు నిర్దేశించిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. పాజిటీవ్ పబ్లిక్ పర్సెప్షన్ లో ఉద్యోగుల ప్రవర్తన పనితీరుపై ప్రజల నుంచి స్వీకరించిన అభిప్రాయాల మేరకు కేటాయించిన ర్యాంకులు మెరుగుపరచుకునేలా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల పరిధిలో జరుగుతున్న ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) సర్వే వేగవంతం చేసి సత్వరమే పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ:-**

సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి జిల్లా అధికారులతో కలిసి ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) కార్యక్రమంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ తో రూపొందించిన ప్రచార పోస్టర్ లను ఆవిష్కరించారు. పోస్టర్లను అన్ని సచివాలయాల వద్ద ఏర్పాటు చేసి క్యూఆర్ కోడ్ ద్వారా పీ4 కార్యక్రమంపై ప్రజల నుంచి విస్తృతస్థాయిలో అభిప్రాయాలు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, హౌసింగ్ పీడి ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ రమణ , పంచాయతీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఉద్యాన శాఖ అధికారి రవీందర్, సిపిఓ శేషశ్రీ, జిల్లా మత్స్యశాఖ అధికారి గాలి దేముడు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయి కుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవరి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ అధికారి విజయలక్ష్మి. డీఈవో రేణుక, డిఎం అండ్ హెచ్ఓ డా.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీనివాస కల్యాణోత్సవానికి పక్కా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)



పాల్గొంటున్నందున అధికారులు వారికి అప్పచెప్పిన విధులు సక్రమంగా నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొంటున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వేదికలో భక్తులు కూర్చొని కల్యాణోత్సవాన్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాజధాని అమరావతి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్న దృష్ట్యా ఏర్పాట్లు ఆ మేరకు చేపట్టాల్సి వుందన్నారు. శానిటేషన్, టాయిలెట్ల వంటి ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలన్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఫుడ్ ప్యాకెట్లను గ్యాలరీలలోనే అందించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి తగినన్ని మందులు అందుబాటులో ఉంచడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్‌లను కూడా సిద్దంగా వుంచాలన్నారు. మెడికల్ క్యాంప్‌లను ప్రజలు గుర్తించే విధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమానికి వచ్చే వాహనాలకు వెహికల్ పాసులు కలిగి వుండాలన్నారు. కార్యక్రమం పూర్తి అయ్యే వరకు నిరంతరం విద్యుచ్ఛక్తి సరఫరా వుండేటట్లు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేసి సజావుగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను కోరారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులతో సమీక్షిస్తూ శ్రీనివాస కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు డ్యూటీలు కేటాయించడం జరిగిందన్నారు. వారికి కేటాయించిన డ్యూటీలు టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్, డిఎస్ఓ కోమలి పద్మ, డియం అండ్ హెచ్ ఓ డా.విజయ లక్ష్మీ, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఆర్డిఓ శ్రీనివాస రావు, టీటీడీ పీఆర్ఓ రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొండి బకాయిదారుల గృహాల, వ్యాపార సంస్థల ట్యాప్ కనెక్షన్‌లు తొలగిస్తున్నాం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



జియంసికి ఆస్తి పన్ను చెల్లించని మొండి బకాయిదారుల గృహాల, వ్యాపార సంస్థల ట్యాప్ కనెక్షన్ లు తొలగించుట, ఆస్తులను సీజ్ చేయాలన్ననగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆస్తి పన్ను వసూళ్ళ పై రెవిన్యూ విభాగం, విభాగాదిపతులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థకు 3 ఏళ్ల కు పైగా ఆస్తి పన్నుబకాయి ఉన్న వారి నివాసాలకు ట్యాపులు తొలగించటం, ఆస్తుల సీజ్ చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు రోజువారీ పన్ను వసూళ్ళ లక్ష్యాన్ని చేయాల్సిందేనని, ఆర్.ఐ లు, ఆర్.ఓ లు, డిప్యుటీ కమీషనర్లు ఈ నెలాఖరువరకు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. మొండి బకాయిలు పన్ను వసూళ్ళకు సహకరించని వారి వద్దకు తాము కూడా వస్తామన్నారు. అడ్మిన్ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటె కఠిన చర్యలు తప్పవని, ఆర్.ఐ ల వారీగా ట్యాప్ తొలగింపు కోసం అదనపు ఫిట్టర్లను కేటాయించాలని యస్.ఈ ని ఆదేశించారు.సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాస్, టి. వెంకటకృష్ణయ్య, యస్.ఈ నాగామల్లేశ్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, యం.హెచ్.ఓ డాక్టర్ రవి బాబు, ఆర్.ఓ లు మదన్ గోపాల్, రవికిరణ్ రెడ్డి, సాదిక్ బాషా, రెహమాన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఎం సాబ్.. సహకారం అందించండి

- **అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే నసీర్ భేటీ**
- **సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ప్రజా సంక్షేమం, మైనారిటీల అభ్యున్నతి కోసం తన గళం ద్వారా శాసనసభ దృష్టికి తీసుకెళుతున్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ మరో అడుగు ముందుకేసి కార్యకర్తల నిధి, ముస్లిం మైనారిటీలకు రంజాన్ సందర్భంగా స్పెషల్ లీవ్, ఉర్దూ క్యాంపస్ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడుతో సుదీర్ఘంగా చర్చించారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ సీఎం చంద్రబాబు నాయుడును ప్రత్యేకంగా కలిశారు. కష్టకాలంలో పార్టీని తమ భుజస్కంధాలపై మోసిన కార్యకర్తల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని, అలాంటి కార్యకర్త ఊపిరి ఆగిపోతే ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని , కార్యకర్తల నిధి ఏర్పాటు ద్వారా ఇది సాధ్యమవుతుందని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ముస్లిం మైనారిటీలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలు ఉండి పండుగను ఆనందంగా జరుపుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ వివరించారు. పండుగ అనంతరం ముస్లిం మైనారిటీ ఉద్యోగులకు క్యాజువల్ లీవ్ గానీ, స్పెషల్ లీవ్ గానీ మంజూరు చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు. ఉర్దూ భాషకు సంబంధించి కర్నూల్ లోని డాక్టర్ అబ్దుల్ హక్ యూనివర్సిటీ మాత్రమే ఉందని, రాబోయే విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ బ్రాంచ్ ని మంగళగిరిలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కోరారు. అమరావతి రాజధానిగా నిర్మితమవుతున్న నేపథ్యంలో మంగళగిరిలో ఉర్దూ బ్రాంచ్ ఏర్పాటు ద్వారా ఉర్దూ భాషాభివృద్ధికి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ మూడు అంశాలను సావధానంగా ఆలకించిన సీఎం చంద్రబాబునాయుడు వీటి ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

## అమరావతిలో 13 సంస్థలకు షాక్...!!

(మొదటి పేజీ తరువాయి)

చేసామని మంత్రి నారాయణ తెలిపారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం పొందగానే ఆయా సంస్థలతో సీఆర్డీఏ అగ్రిమెంట్లు చేసుకుంటుందన్నారు. ఆ వెంటనే రెండు మూడు రోజుల్లో అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు మంత్రి నారాయణ. ఎన్నికల కోడ్ ఉండటంతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. భూముల అమ్మకాలతో మాత్రమే అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఖజానాపై భారం లేకుండా సీఎం చంద్రబాబు మంచి మోడల్ డిజైన్ చేసారని చెప్పారు. గతంలో అమరావతి కోసం జగన్ లక్ష కోట్లు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించారని...లక్ష కోట్లు అవసరం లేకుండానే రాజధాని నిర్మిస్తున్నామని మంత్రి పయ్యావుల అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను మభ్య పెట్టి వారితో ఆడుకున్నారని విమర్శించారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

ముళ్ళపూడి వెంకట నరసింహ అమర్ నాథ్ s/o ముళ్ళపూడి వెంకటరావు (లేటు) D.No: 27-8-3, 4వ లైను కన్నావారితోట, నగరం పాలెం, గుంటూరు అనే అతనికి పేరేచర్లలో డి.నెం: 608/ఎ, 608/బి, 608/సి నందు 277 చ.గ. స్థలం ఉంది. స్థలానికి సంబంధించి లింక్ దస్తావేజు నెం: 1326/1986, విక్రయ దస్తావేజు నెం: 4389/2014 రెండు ఒరిజినల్స్ జిరాక్స్ కోసం వెళ్లగా 06-03-2025 నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు. సెల్ : 9032777777

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

ముళ్ళపూడి వెంకట నరసింహ అమర్ నాథ్ s/o ముళ్ళపూడి వెంకటరావు (లేటు) D.No:27-8-3, 4వ లైను కన్నావారితోట, నగరం పాలెం, గుంటూరు అనే అతనికి పేరేచర్లలో డి.నెం: 608/ఎ, 608/బి, 608/సి నందు 250 చ. గ స్థలం ఉంది. స్థలానికి సంబంధించి లింక్ దస్తావేజు నెం: 1073/1985, విక్రయ దస్తావేజు నెం: 4390/2014 రెండు ఒరిజినల్స్ జిరాక్స్ కోసం వెళ్లగా 06-03-2025 నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు. సెల్ : 9032777777

# సామాన్యులకు అందుబాటులో పాలకవర్గం పని చేయాలి

## ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామం పసుపు వ్యాపారానికి ప్రసిద్ధి చెందినదని, కృష్ణమ్మ నీరు గలగల పారుదలవుతూ అన్ని వనరులు పుష్కలంగా ఉన్న గ్రామంలో యువ నాయకులు. ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో దుగ్గిరా లలో కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ఎంత గర్వకారణమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం దుగ్గిరాల గ్రామం లోని స్టేట్ బ్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన కాకతీయ కోపరేటివ్ బ్యాంకు ను ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించి ప్రసంగించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకు పాలకవర్గం పనిచేయాలని సూచించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభకు బ్యాంకు చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు అధ్యక్షత వహించగా గుంటూరు పార్లమెంటు టిడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ,బ్యాంకు వైస్ చైర్మన్ గ్రంధి చంద్రమౌళీశ్వర రావు , తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనే ని శ్రీ అనిత, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, తాడిబోయిన హరిప్రసాద్, వల్లూరు నరసింహారావు ,బ్యాంక్ సెక్రటరీ కే.ఝాన్సీ లక్ష్మి, జనరల్ మేనేజర్ వి. రవీంద్రనాథ్, పి ఆర్ ఓ సతీష్, మేనేజర్ బద్రీనాథ్, హాజరు కాగా ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని వనరులు కలిగి. అభివృద్ధి చెందుచున్న దుగ్గిరాలలో



కాకతీయ బ్యాంకును ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. సభలోచైర్మన్ కాంతారావు మాట్లాడుతూ ఖాతాదారులకు డిపాజిట్ దారులకు ఎక్కువ వడ్డీ అందిస్తామని గృహ వాహనములకు రుణాలు అందిస్తామని తెలిపారు. విశ్వసనీయతకు మారుపేరుగా పలు ప్రశంసలు అందుకున్నదని, 10 బ్రాంచీల ద్వారా పదివేల మందికి విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు. రెండున్నర దశాబ్దాల స్వల్ప వ్యవధిలోనే పది బ్రాంచ్ల ద్వారా పదివేల మంది సభ్యులకు, సొసైటీ చేరువైందని ,430 కోట్ల టర్నోవర్ 50 లక్షల నికర లాభంతో అనూహ్యమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. గుంటూరు పార్లమెంటరీ టిడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ 11వ బ్రాంచిగా దుగ్గిరాలలో ఏర్పాటు చేయడం చాలా గరకారణమన్నారు.

బ్యాంకు అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు .అనంతరం అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు కే .వాసుదేవ నాయుడు, షేక్ ఖలీల్ ,దావులూరు చక్రధర్ చౌదరి ,సుబ్రహ్మణ్య శాస్త్రి బ్రహ్మచార్యులు ,పోతురాజు ప్రసాద్‌తో పాటు నందిపాటి జోగారావు, చుండూరు ఉమామహే శ్వరరావు, నాయుడు సీతయ్య, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులపై అవగాహన అవసరం



**తెనాలి, మేజర్ న్యూస్**

కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరమని తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక యడ్ల లింగయ్య కాలనీలో కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించేందుకు బుధవారం కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాహగాహన పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది తెలిపే సూచనలను ప్రజలు ఆచరించుట ద్వారా వ్యాధులకు గురి కాకుండా కాపాడుకొనవచ్చునని తెలిపారు. నీటి నిల్వలలో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేస్తాయని ఈ లార్వాలు దోమలుగా మారి వివిధ రకాల వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతాయన్నారు. ప్రజలకు అవగాహన నిమిత్తం మలేరియా సిబ్బందితో కలిసి జీవించి ఉన్న లార్వాలను ప్రజలకు చూపించి వారికి అవగాహన కలిగించారు. అనంతరం మలేరియా సిబ్బంది ఇంటింటికి తిరిగి కరపత్రంలను పంపిణీ చేస్తూ, దోమలు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను తొలగించారు. ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో మడ్డి ఆయిల్ ను కానీ మరి ఏ ఇతర ఆయిల్స్ గాని పిచికారి చేసు కొనుట ద్వారా మరియు ఇంటి లోపల బయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చునని, తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వ్యాధి వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చునని తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎల్,బి సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు, దాసరి శివ నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ రషీద్ , సయ్యద్ కరిముల్లా, రెవెన్యూ విఆర్ఓ కామేశ్వరరావు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం సలహా సంఘ సమావేశం




**తెనాలి, మేజర్ న్యూస్**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం సలహా సంఘ సమావేశం డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి సలహా సంఘం సమావేశంలో డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ భారతదేశంలో ఆడ భ్రూణ హత్యలను ఆపడానికి దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని నిరోధించడానికి భారత ప్రభుత్వం 1994లో ఈ చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. గర్భం దాల్చిన తరువాత లింగ ఎంపికను నిషేధించడం మరియు ప్రినేటల్ నిర్ధారణ ప్రక్రియలను నియంత్రించడం కోసం ఈ చట్టం ఉందన్నారు. గర్భస్థ శిశువు ఆడపిల్ల అని తెలియగానే అపోహతో భ్రూణ హత్యలు పాల్పడతారని ఆడ లేదా మగ ఐనా అందుకు కారణం తండ్రి అనేది గుర్తించాలని కోరారు. అలాగే స్త్రీని విద్యావంతురాలుగా చేయడం వారికి ఉద్యోగాలు లభించడం తద్వారా వరకట్నపు వేధింపులు లేకపోవడం వల్ల కూడా స్త్రీ నిష్పత్తి పెరిగేందుకు దోహదపడుతుందన్నారు.

స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ పత్రం స్కానింగ్ ధరల మరియు హాస్పిటల్ ఫీజుల పట్టిక అందరికీ కనిపించే విధంగా పెట్టాలని సూచించారు. సదరు సంస్థలు లింగ నిర్ధారణ జరపబోమని, వెల్లడి చేయబోమని బోర్డులు ప్రదర్శించాలన్నారు. చట్టం అతిక్రమించిన వారికి లేదా లింగ నిర్ధారణ వెల్లడి చేసినట్లు రుజువైతే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని స్కానింగ్ సెంటర్ల గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ హరిణి, డాక్టర్ సురేష్, డాక్టర్ వినీల్ , సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ముమ్మనేని భానుమతి, నాళం శ్రీమన్నారాయణ, పెనుగొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కృషి దీక్ష పట్టుదలలే విజయానికి సోపానాలు

- ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి
- జైన్ హై స్కూల్ ఫేర్ వెల్ వేడుకలో ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

సమయపాలన, క్రమశిక్షణ విద్యార్థులవిజయానికి మూల స్తంభాలని, పదో తరగతి విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించాలని గుంటూరు ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ అన్నారు . గుంటూరులోని జైన్ హై స్కూల్ ఫేర్ వెల్ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్నా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ అపారమైన శక్తి ఉందని, దానిని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. జీవిత నిర్మాణానికి, మానవత్వ వికాసానికి, వ్యక్తిత్వ పరిపూర్ణతకు విద్య తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, ఆ లక్ష్యం కోసం ఎంతటి కష్టమైనా ప్రయత్నించాలని చెప్పారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని మార్గదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా జైన్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో తమ పదవ తరగతి విద్యార్థులు 586 మార్కులు సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత మన్ననలు పొందారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం వాటికన్నా ఎక్కువగా మార్కులు సాధించి రికార్డు సృష్టిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల మానసిక ప్రశాంతతో పరీక్షలకు హాజరు కావాలని, ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులతో ఉత్తీర్ణుల అవ్వాలని సూచించారు. తమ జైన్ హై స్కూల్ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో ఏడాదిపాటు 10 విద్యను అభ్యసించారని రానున్న పరీక్షల్లో రాష్ట్రస్థాయి ఫలితాలు తప్పకుండా సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ ఇంకా ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది

నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం వరి, మొక్కజొన్న, మిరప పంటలును క్షేత్ర సందర్శన చేసి, రైతులకు సాగులో మెళుకువలను తెలిపి, సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం వద్ద రబీ-2025 సీజన్ పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితాలుపై సామాజిక తనిఖీ కొరకు చేపట్టిన గ్రామ సభ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో ఈ- క్రాప్ నమోదు వివరాలతో కూడిన రైతుల జాబితాను,అందిన ఫిర్యాదులను చదివి,పంట నమోదు వివరములు సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు యస్.తేజస్వి తదితరులు పాల్గొన్నారు.



# 15న విద్యార్థుల కోసం జరిగే నిరసన దీక్షను విజయవంతం చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్




**గుంటూరు, మేజర్ న్యూస్ :**
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్నటువంటి బ్రాడీపేట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల మీద విజయవాడ ధర్నా చౌక్ వద్ద మార్చి 15న జరిగే నిరసన దీక్షలను విద్యార్థులు విద్యార్థులు వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ దీక్షలలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం,విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి. లేకపోతే విద్యార్థులకు చాలా భారంగా మారిపోతుందని. అలాగే ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజులు చెల్లించాలి.ఏపీ కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి.జీవో నం 77 ను రద్దు చేయాలి.వెటర్నరీ విద్యార్థులకు 25 వేలరూపాయలు స్టైఫండ్ ఇవ్వాలి.మెడికల్ విద్యాసంస్థల ప్రైవేటీకరణ ఆపాలి అని ఈ దీక్షలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, నగర కార్యదర్శి యశ్వంత్, నగర సహాయ కార్యదర్శి సుభాని, నగర గర్ల్స్ కన్వీనర్ సౌమ్య, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శన




నూజెండ్ల మేజర్ న్యూస్:– మార్చి 12 బుధవారం 'దండీ మార్చ్ డే' సందర్భంగా మండలంలో పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'దండీ మార్చ్ డే' ప్రత్యేకతను వివారించారు. ఇది మార్చి 12 న సబర్మతి ఆశ్రమం వద్ద మొదలై ఏప్రిల్ 6న దండీ గ్రామంలోని సముద్రపు ఒడ్డు వరకు కొనసాగిందని, ఈ కార్యక్రమంలో 50,000 మంది మహాత్మాగాంధీని అనుసరించారని, ఇది స్వాతంత్ర పోరాటంలో కీలక ఘట్టంగా నిలిచిందని అందువలన ప్రతి సంవత్సరం మార్చి12 ను 'దండీ మార్చ్ డే' గా జరుపుకుంటారని, దీనినే ఉప్పు సత్యాగ్రహం అని కూడా అంటారని పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహాల మధ్యలో ఉన్న పొగాకు కంపెనీని తీసివేయాలి

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మాగంటి అపార్ట్మెంట్ సమీపంలో గృహాల సముదాయం మధ్య ఉన్నటువంటి పొగాకు కంపెనీని అక్కడినుండి తీసివేయాలని గ్రీవెన్స్ రోజున కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్నిఅందజేశారు. మాజీ ఎమ్మెల్యే ముస్తఫా పొగాకు కంపెనీ ఎన్నో ఏళ్లుగా ఇళ్ల మధ్యలో ఉండటంవల్ల దాని నుండి వచ్చే ధూళి, దస్టుతో ఎంతోమంది రోగాల బారిన పడ్డారని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, స్థానిక నివాసులు దేవళ్ల ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ మంచినీరు, టిడ్కో ఇళ్ల పూర్తికి చీఫ్ విప్ జీవీ విజ్ఞప్తి

**వినుకొండ మేజర్ న్యూస్**
అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాలపై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్రం సహకారంతో ప్రారంభించి, జగన్ ప్రభుత్వం ఆగిపోయిన మంచినీటి పథకాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పల్నాడు జిల్లాలోనే వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల, చిలకలూరిపేట సహా అనేక పట్టణప్రాంతాలు వాటి పూర్తి కోసం ఎదురు చూస్తున్నాయని, వేగంగా చర్యలు తీసు కోవాలని కోరారు. బుధవారం అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాలపై జరిగిన చర్చ సందర్భంగా ఈ విషయాలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు



చీఫ్‌విప్ జీవీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు సహకారంతో సీఎం చంద్రబాబు అమృత్ పథకం తీసుకుని వచ్చారన్నారు. ఆ పథకం కింద 8వేల 500 కోట్లు మంజూరయ్యాయ ని, కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం ఇస్తే ఆ పథకం పూర్తి అవుతుందని తెలిపారు. అలాంటిది కేంద్రం రూ.600కోట్లు ఇచ్చినా జగన్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వక ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వంలోనైనా వాటిని పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అమృత్ పథకం ద్వారా మంచినీళ్లు ఇవ్వడంతో పాటు టిడ్కో ఇళ్లకు అలానే చేశారన్నారు. కనీసం 10శాతం పనులు కూడా చేయకుండా పాడుపెట్టారని.. వాటికి మోక్షం కల్పించాలని కోరా రు. ఈ ప్రశ్నకు స్పందించిన మంత్రి నారాయణ టిడ్కో ఇల్లు, అమృత్‌స్కీమ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతిఇంటికి, ప్రతి వ్యక్తికి 135లీటర్లు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మూడేళ్లలో అవన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# ఫీజు బకాయిల నేరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి దే

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి

**నరసరావుపేట మేజర్ న్యూస్:**
జగన్ రెడ్డి నిరంకుశ పాలన వల్లే 4720 కోట్ల ఫీజు బకాయిని మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులపై కక్షతోనే జగన్ రెడ్డి వైసీపీ పాలనలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారని అలాగే ఎస్సీ, ఎస్టీలు ఉపయోగించుకునే అంబే ద్కర్ విదేశీ విద్యని తన ప్రాపర్టీగా మార్చుకున్నా డని కాబట్టే ఈరోజు ఫీజు పోరు అని 4720 కోట్ల బకాయిలు పెట్టిన జగన్ రెడ్డికి వైసిపి నాయకులకు మాట్లాడే నైతిహక్కు లేదని అన్నారు. దళితులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారిని మోసం చేసిన ఘటికుడు జగన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తే విద్యార్థులు వారి జీవితాలకు మంచి పునాదులు వేసుకుంటారని వారికి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా స్కూళ్లలో కాలేజీల్లో విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి సరఫరా చేయించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ త్వరలోనే విడతల వారీగా విద్యార్థినీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను మంజూరు చేస్తారని అలాగే విద్యా శాఖ మంత్రిగారిని లోకేష్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని స్కూళ్లు కాలేజీలు అయితే విద్యార్థినీ విద్యార్థుల కోసం కాకుండా తమ అవసరాలు కోసం వాడుకున్నారో విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారో తెలుసన్నారు అటు వంటి వారి కోసం ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేస్తున్నారని అట్లాగే ప్రభుత్వం చేత నడపబడే హాస్టల్ సన్నీ కూడాను విద్యా ర్థులకు ఒక దిక్సూచిగా నిలుస్తాయని



విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పడం జరిగింది. ఈరోజు గత దగా వైసిపి ప్రభుత్వం ఫీజు పోరు అని కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిర గటం హాస్యాస్పదంగా ఉంది. ఈరోజు జరిగిన ఫీజు పోరులో చాలా తక్కువ మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మిగతావారు మొత్తం కూడాను వైసీపీ రౌడీలను గూండాలను తీసుకొని వచ్చి అట్లాగే మహిళలను డబ్బులకు అద్దెకు తెచ్చి ఫీజు పోరు అని పల్నాడు జిల్లాలో పెట్టడం జరిగింది. గతంలో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మి పల్నాడు జిల్లాలో 7 నియోజకవర్గాలు వైయస్సార్సీపి పార్టీకి అప్పగిస్తే ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న ఘనత వారిది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి జాహ్నవి పేర్కొన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థుల కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో క్రొత్త పథకాలను అమల్లోకి తీసుకొని రాబోతున్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలుగుదేశం పార్టీ అందించే సుభిక్ష పాలన ను స్వీకరించి విద్యార్థుల భవిష్యత్తును వారి కలలను సాకారం చేసుకునే దిశగా ప్రయత్నం అందించాలని మానుకొండ జాహ్నవి విద్యార్థులను మనస్పూర్తిగా కోరారు.

## సమస్యలపరిష్కారానికి ప్రాముఖ్యత ఇవ్వాలి : ఎంపీపీ ఝాన్సిసాగర్

యడ్లపాడు,మేజర్ న్యూస్: గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యత ఇవ్వాలని, దీనిపై ప్రతి ఒక్క సభ్యులు, అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం మండల పరిషత్ సాదారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సభ్యులు సమావేశానికి సమయపాలన పాటించాలని, నిర్ణయించిన సమయానికి వస్తేగాని సమస్యలపై అధికారులను అడగటానికి వీలుంటుందని, ప్రతి మూడు మాసాలకు ఒక సారి జరిగే సమావేశానికి కూడా సభ్యులు, అధికారులు సమయా పాలన పాటించక పోవటం వల్ల సమస్యల సమీక్ష మరియు పరిష్కారం లో విఫలమవుతారని, రానున్న సమావేశాలకైనా సమయపాలన పాటించి సమస్యలపై సమీక్ష జరిగే విధంగా కృషిచేయాలని, అందరూ సమిష్టిగా పని చేసి గ్రామాల అభివృద్ధికి



కృషిచేయాలని, అదేవిధంగా మండలంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు విధిగా ప్రోటోకాల్ పాటించి సంబందిత సభ్యులకు అహ్వానం పంపాలన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు తమ శాఖల వారీగా నిర్వహించుతున్న, నిర్వహించబోతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, ఇవోపిఆర్డి షేక్ జాకీర్ హుసేన్, మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్ లు అధికారులు పాల్గొన్నారు.

# వినుకొండ వైసీపీలో వర్గ పోరు రోడ్డెక్కింది..





**వినుకొండ, మేజర్ న్యూస్**
ఆవిర్భావ దినోత్సవం రోజున రెండుగా గ్రూపులుగా చీలిపోయి.. కార్యక్రమాలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవం జరపగా అందుకు పోటీగా ఆయన వ్యతిరేకించే మరికొందరు ముఖ్య నేతలు సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరు మాట్లాడుతూ కార్యకర్తలకు ఎవరు అండగా ఉంటారు వారే నాయకులు అవుతారని నాయకత్వానికి డబ్బు క్రైటీరియా కాదని ఈ సందర్భంగా బోలానుద్దేశించి విమర్శలు చేశారు ఇప్పటికే బొల్లా నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లిన వ్యతిరేక వర్గం ఆవిర్భావ దినోత్సవం రోజున పోటీ కార్యక్రమాన్ని నిర్వహించి వర్గపోరును కేవలం చేసింది బొల్లా బ్రహ్మనాయుడు నిర్వహించే కార్యక్రమానికి మీరంతా దూరంగా ఉండటం తోపాటు వారే పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం వైసిపిలో వర్గ పోరు తీవ్ర స్థాయికి చేరిందని ఆ పార్టీలో దుమారం రేగుతుంది ఇంకా రానున్న రోజుల్లో బ్రహ్మనాయుడు కి వ్యతిరేకంగా మరికొందరు నేతలు కూడా చుండూరి స్వర్గంలో చేరి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తారన్న ప్రచారం కూడా ఊపొందుతుంది. అయితే వీటన్నింటిని బొల్లా వర్గం కొట్టి పారేస్తుంది రాజకీయ పార్టీ కార్యకలాపాలు నడపాలంటే ఆర్థిక బలం అవసరమని ఆర్థిక బలం ఉన్న నాయకుడు బాల్లా అని వారు పోటీ కార్యక్రమం పట్ల చులకనగా మాట్లాడుతున్నారు ఏది ఏమైనా వినుకొండలో ఘోర అరాజ్యం పాలైన వైసీపీలో అంతర్గత పోరు తారాస్థాయికి చేరడంతో ఆ పార్టీ మునుగోడ ప్రమాదకరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనిపై అధిష్టానం కూడా దృష్టి సారించినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రకృతి వ్యవసాయ పై వ్యవసాయ శాఖ, వెలుగు సమన్వయ సమావేశం

**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం మండలం మండల సమైక్య ఆఫీసు లో మండల స్థాయి వ్యవసాయ శాఖ , అనుబంధ శాఖలు, వెలుగుసిబ్బంది , ప్రకృతి వ్యవసాయశాఖ ల తో మండలం లెవెల్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగుకి ముఖ్యఅతిథిలుగా వ్యవసాయ శాఖ ఏ ఓ రామమ్మ, ఏపీఎం సీతారామయ్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కోయ రజని హాజరు కావడం జరిగింది. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలం లో పీఎండీస్(నవధాన్య విత్తనాలు)చల్లాలని చూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడ పీడల్ని నివరించడం జరుగుతుందని సూచించడం జరిగింది. ఏపీఎంఅదనపు సీతారామయ్య మాట్లడుతూ గ్రామ సంఘంలోని ప్రతి రైతు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, సంఘాల్లోని ప్రతి రైతు నవధాన్య విధానం ఆచరించాలని అంతేకాకుండా ప్రతి గ్రూపు సభ్యురాలు తన ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్





వేసుకోవాలని దాని ద్వారా వారి కుటుంబ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని ప్రస్తుతం విషపూరిత రసాయన పురుగుమందులతో కూడిన ఆహారం తీసుకొనడం ద్వారా క్యాన్సర్ బిపి రక్తహీనత జబ్బులు బారిన పడుతున్నారని చెప్పడం జరిగింది. జిల్లా ఎన్ఎఫ్ఏ అప్పలరాజు మాట్లాడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సొయింగ్ వేయడం వలన నేల గుళ్ళబారుతుంది, నీటినినిలువ చేసుకొనే శక్తి పెరుగుతుంది, నీటి ఎద్దడిని తట్టుకో గలుగుతుంది, ప్రధాన పంట ఖర్చు తగ్గుతుంది ఆదాయం పెరుగుతోంది అని తెలియ జేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతు కు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందనీ తెలియ జేయడం జరిగింది. జిల్లా సమైక్య అధ్యక్షురాలు కోయ రజిని మాట్లాడుతూ ప్రతి యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లో గల ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో గత నాలుగు సంవత్సరాలు పైబడి నవధాన్య సాగు చేసి ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులకు పొందూరి నరసింహారావు హనుమంతురావు కు సన్మానం చేయడం జరిగింది. తరువాత వేసవికాలంలో కూడా విత్తనాలు మొలకెత్తడానికి వీలుగా విత్తన గుళికల విధానం ఎలా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది మండల సీసీ నాగరాజు, మండల సమైక్య ఓ. బి మంగమ్మ , జిల్లా ఎన్ ఎఫ్ అస్ సైదయ్య నంద కుమారు, సౌజన్య డివిజన్ మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, డి ఎం ఎం టి, కే..రవికుమార్, యూనిట్ ఇంచార్జీ ఎస్. సునీల్ కుమార్ , ఐ సి ఆర్ పి శ్రీను నాయక్ ఉషారాణి వివో ఏ జ్యోతి సత్యవతి శివ భవానిలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# సాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

మార్చి 31 వరకు మాత్రమే సాగునీరు విడుదల జరుగుతుందని, రైతుసోదరులందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమ పంటలకు అందుబాటులో ఉన్న సాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని మండలా వ్యవసాయ శాఖ అధికారి అరుణ అన్నారు. బుధవారం మండ లంలోని మాదల, ఇరుకు పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ రైతులందరు గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు. దీని కొరకు ఆధార, సర్వే నెంబర్ , ఫోన్ కావాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నారాయణ, ఉద్యాన వన సహాయకులు నరేష్, గ్రామంలో రైతులందరూ పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకా తప్పనిసరి డాక్టర్ కాంతారావు



**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

పశుపోషకులు తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని, లేనియెడల తమ పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడినప్పుడు పశువు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినటంతో పాటు పశు పోషకులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంటుందని, ఎలాంటి అపోహలకు పోకుండా విధిగా పశువైద్యుల సూచనల మేరకు టీకాలను వేయించాలని పల్నాదు. జిల్లా డిఎంహెచ్ ఒ డాక్టర్ కె కాంతారావు తెలిపారు. మండల పరిధిలోని జగ్గాపురం పశువైద్య పరిధిలోని జాలాది మరియు ఉన్నవ గ్రామాలలో నిర్వహించుతున్న జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మార్చి ఒకటవ తేది నుండి 30వ తేది వరకు పశుసంవర్ధక శాఖ చేపట్టిన ఈ పథకంలో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలన్నారు. మీ గ్రామాలలోని మీ ఇంటి వద్దకే పశు వైద్యశాల పరిధిలోని పశువైద్యులు వచ్చి పశువులకు ఉచిత టీకాలను వేస్తున్నారనిపశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలియ జేసారు. కార్యక్రమంలో యడ్లపాడు పశువైద్యశాల సహాయ సంచాలకులు వై రాధాకృష్ణ తిమ్మాపురం పశువైద్యాధికారిణి కలీషా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో

# పారిశుద్ధ్య కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

మార్చి 12 నరసరావుపేట 22 వ వార్డ్ బ్రహ్మంగారి మఠం లైన్ లో 24వ వార్డ్ 1,2 లైన్ లో మరియు పలుచోట్ల పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు.స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 22 వ వార్డ్ లో బ్రహ్మంగారి మఠం లైన్ లో 24 వార్డ్ బాలయ్య నగర్ 1.2లైన్ లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# విలువలు - విశ్వసనీయతే ప్రామాణికంగా పుట్టిన వైసీపీ

### - రాష్ట్ర యువజన విభాగం నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్, :**

రాజన్న ఆశయ సాధనే ధ్యేయంగా.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా.. ప్రజల గుండెల్లో పదిలంగా.. చిరకాలం చిరస్థాయిగా నిలిచిపోయేలా.. విలువలు - విశ్వసనీయతలే ప్రామాణికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టినట్లు వైసీపీ రాష్ట్ర యువజన విభాగం నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి వెల్లడించారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. పార్టీ జెండాను పేదోడికి అండా దండాగా మార్చి, వారి భవిష్యత్తు మార్చుడానికి తమ గుండెగా మలచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల ఆనందోత్సాహాల నడుమ బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ తదితరులతో కలిసి నూనె ఉమామహేశ్వరరెడ్డి కేక్ కట్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం నూనె ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, బెదిరింపులకి తలొగ్గని ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక, 15 ఏళ్లుగా కోట్లాది మంది గుండెల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం పాటు పడుతున్న ఏకైక పార్టీగా వైసీపీని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చల్లా శివకోటి, పేరుపోగు బాబు, ముదిగొండ అవినాష్, సాయి, మషీర్, గోపి, పవన్, చింటూ, రాజు, అబ్దుల్, సురేంద్ర, రేజేటి నవీన్, దివ్యాంగ విభాగం నేత రాచకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర అమూల్యం



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :**

సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు, అంకుర పరిశ్రమలు- గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో వీటి పాత్ర “అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసి రామచంద్ర ప్రభు (ఛైర్మన్ తులసి సీడ్స్ ప్రవేట్ లిమిటెడ్) గౌరవ అతిదులుగా పి. శ్రీనివాసు (చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్), జయ లక్ష్మి,జాయింట్ డైరెక్టర్, విచ్చేశారు.ఈ సదస్సుకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె వి బ్రహ్మం అధ్యక్షులుగా వ్యవహరించారు.ముఖ్య అతిథివర్యులు మాట్లాడుతూ పల్లెటూర్లు పట్టణాలకు పట్టుకొమ్మలని, గ్రామీణ అభివృద్ధి దేశాభివృద్ధి అని పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయం తో పాటుగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి ఉంటేనే గ్రామీణ ప్రజలు ఆర్థికంగా, మానసికంగా సంతోషంగా ఉంటారని, పట్టణీకరణలో గ్రామాలను ప్రమాదంలో పడవేయవద్దని పేర్కొన్నారు. ఈ సదస్సు లో కళాశాల యమ్ బి ఎ విభాగం శాఖాదిపతి డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి ఇతర అధ్యాపకులు, వివిధ కళాశాల ల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# కెఎల్ యును సందర్శించిన ఆస్ట్రేలియా యూనివర్శిటీ ప్రతినిధి

తాడేపల్లి,మేజర్ న్యూస్:ఆస్ట్రేలియా లోని సిడ్నీ పట్టణం లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (యుటిఎస్) ప్రతినిధి డాక్టర్ సెబాస్టియన్ కుంట్జ్ బుధవారం నాడు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ని సందర్శించారని విదేశీ సంబంధాల డీన్ డాక్టర్ కిషోర్ బాబు ఒక ప్రకటన లో తెలియజేశారు. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు, పరిశోధన రంగం లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల ఆదాన ప్రదానాల విషయమై కే ఎల్ యూనివర్సిటీ తో ఒక ఒప్పందానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చల కోసం వారు వచ్చారని డాక్టర్. కిషోర్ బాబు అన్నారు. విద్యా విషయక అంశాలలో అకడమిక్స్ డీన్ ప్రొఫెసర్ హరికిరణ్ తో లోతైన చర్చలు జరిగాయని పేర్కొన్నారు. యుటీ ఎస్ మరియు కే ఎల్ యూ లమధ్య గల పాఠ్య ప్రణాళికల లో అంతరాన్ని గుర్తించి ఇరువైపుల చదువుకునే విద్యార్థులకు సమగ్ర పాఠ్యాంశ బోధనకై ఒక ఒప్పందానికి వచ్చినట్లు వారు వెల్లండించారు. తదనంతరం రిసెర్చ్ రంగంలో సహకారాన్ని విస్తృతం చేయడానికై రిసెర్చ్ విభాగ డీన్ ప్రొఫెసర్ బీటీ పీ మాధవ్ డా. కుంట్జ్ తో చర్చించారని ప్రస్తుతం రెండు యూనివర్సిటీలలో జరుగుతున్న పరిశోధనలలో ఒకే లాంటి అంశాలపై పనిచేస్తున్న ప్రొఫెసర్లను గుర్తించ డానికి తద్వారా పరస్పర సహకారంతో పరిశోధనలను విస్తృత పరచడానికి కృషిచేస్తున్నట్లు డా. కిషోర్ బాబు తెలిపారు. చర్చలకు సమన్వయకర్తలుగా విదేశీ సంబంధాల డైరెక్టర్ విజయమారుతి, డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోపి కృష్ణ పాల్గొన్నారు.



యుటిఎస్ ప్రతినిధి డాక్టర్ సెబాస్టియన్ కుంట్జ్ ను సత్కరిస్తున్న కెఎల్ యు విదేశీ సంబంధాల డీన్ డాక్టర్ కిషోర్ బాబు..

# గత ప్రభుత్వంలో ఐదేళ్లు డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తం

నరసరావుపేట మేజర్ న్యూస్ : కలుషితమైన వ్యర్థాలతో కుప్పల కుప్పలుగా పడి ఉన్న డంపింగ్ యార్డ్ అటు నుండి వెళ్తున్న వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు ఇక్కడ నివసిస్తున్న ప్రజలకి అనారోగ్య సమస్యలతో ఎన్నో బాధలు పడ్డారు విపరీతమైన పొగతో నగరాన్ని కొమ్ముకొని ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసిన గత ప్రభుత్వ ఉమ్మడి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నరసరావుపేట శాసనసభ్యులు వచ్చిన 8 నెలలకే డంపింగ్ యార్డ్ రూపు రేఖలు మార్చినారు ప్రత్యేకమైన దృష్టితో ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ డంపింగ్ యార్డ్ రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే నర్సరావుపేట ప్రజానీకం అందరూ అభినందనలు తెలిపారు తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ వేస్ట్ మెటీరియల్ నుండి స్వచ్ఛమైన మట్టిని తయారు చేస్తున్నారు రానున్న రోజు లో డంపింగ్ యార్డ్ ని మరింత అభివృద్ధి చేసి డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్నటువంటి ప్రజానీకం ఇటువంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని తెలియజేశారుఆంధ్రప్రదేశ్ లోనే మున్సిపాలిటీలా నెల్లూరు.గుంటూరు ప్రకాశం.కృష్ణ అధికారులు వచ్చి మన






డంపింగ్ యార్డ్ ని చూసి అని ప్రాంతాల్లో ఇలా ఇంప్లిమెంట్ చేయాలని వెళ్తున్నారు. శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా నరసరావుపేట మున్సిపాలిటీ ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధించాలని బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయవద్దని మనకోసం నిత్యం పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను గౌరవించుకోవాలని. నర్సారావు పేట మున్సిపాలిటీ అధికారులకు అందరూ సహకరించాలని నరసరావుపేట అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు.

## కటకం అంకారావు, అంబటి మళ్ళీ,రామిశెట్టి రమేష్‌కి అభినందనలు

### తెలియజేసిన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్‌బీ-2 పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు సంబంధించి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ అధిష్టానం, దీనిలో గురజాల నియోజకవర్గ సమన్వయకర్తలగా ఎంపిక చేయబడినటువంటి కటకం అంకారావు, అంబటి మల్లి, కామిశెట్టి రమేష్ వీరి ముగ్గురికి అభినందనలు తెలియజేసిన గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

## ఏ అంశంపై పోరాడుతున్నారో వారికే స్పష్టత లేదు

### - టీడీపీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలి



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : వైసీపీ వారు తలపెట్టిన యువత పోరుపై ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన అంటూ వేలకోట్ల రూపాయలు బకాయిలు పెట్టి విద్యార్థులను నిండా ముంచి కాలేజీ యాజమాన్యాల చేత వేధింపులకు గురి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యార్థుల ఫీజులు చెల్లించుకుంటూ వస్తున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, ఉద్యోగాల కల్పన ఉపాధి కల్పనపై ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందీ ,అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సమావేశాలకు వెళ్లి చర్చించే దమ్ము లేక ఏ సమస్యలపై పోరాడుతున్నారో వారికే అర్థం కాక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి ఫీజు పోరు, యువత పోరు అంటూ వృద్ధులచే ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వీరు చేస్తున్న చర్యలకు ప్రజల నుంచి స్పందన లేక నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సమావేశాల్లో బూతులతో భ్రష్టు పట్టించి దేవాలయంలాంటి అసెంబ్లీ కీ కళంకం తెచ్చారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చిస్తూ ప్రజలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, మహిళలకు వారి సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలి అని చర్చిస్తూ బృహత్ ప్రణాళికలు తీసుకుంటుంటే రాష్ట్రంలో ప్రజలు హర్షాతిరేకత వెలిబుచుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటున్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇంకా మీ మాయమాటలు నమ్మటానికి సిద్ధంగా లేరని, ఇలాంటి బూటకపు పోరు బాటలు మానుకోవాలని హితవు పలికారు.

## పొన్న వాహనంపై నరసింహుడు

**మంగళగిరి మేజర్ న్యూస్:**



మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన బుధవారం స్వామివారు పొన్న వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంతపద్మనాభ చార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ఎదుట శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదికపై నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

## సాంకేతికపరంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది - ఎండిఓ వెంగళరావు

**మాచవరం మేజర్ న్యూస్**



సాంకేతిక పరంగా ఆర్థికపరంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇన్చార్జి ఎంపీడీవో డి.వెంగళరావు అన్నారు బుధవారం మాచవరం ఎంపీడీవో కార్యా లయంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎండిఓ వెంగళరావు మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రజాప్రతినితో చర్చించారు. వృత్తి నైపుణ్యత పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తద్వారా యువత ఎటువంటి వృత్తిలో నైపుణ్యం ఉందో గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఎంపీపీ దారం అంబులమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, ఎంఈఓ 2 డి శ్రీధర్ , ఇంచార్జ్ ఏపిఎం సీతారామయ్య, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎస్ ప్రసాదరావు, టిడిపి మాజీ మండల కన్వీనర్ ఎడ్లపల్లి రామారావు, ఎంపీటీసీలు,పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై స్వారీమెడలో టీ గ్లాసు చెవిలో పువ్వు

### - కూటమి మోసంపై వినూత్న నిరసన



గుంటూరు మేజర్ న్యూస్: సైకిల్ తొక్కుతూ... మెడలో టీ గ్లాసు తగిలించుకుని.. చెవిలో పువ్వు పెట్టుకొని అకస్మాత్తుగా గుంటూరు రోడ్లపై తిరుగుతూ కనిపించిన ఓ యువకుడిని చూసి సహజంగానే నగర ప్రజలు అవాక్కయ్యారు. అతగాడి పేరు షేక్ రబ్బానీ.. విద్యాధికుడైన అతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి - ప్రస్తుతం శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి కి అత్యంత సన్నిహితంగా మెలుగుతూ.. పార్టీ కార్యక్రమాల్లో పుర్తి స్థాయి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఇక అసలు విషయానికి వస్తే.. ఓపక్క విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన చెల్లించకుండా.. మరోపక్క ఇటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా.. అటు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా.. వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వ విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు నిరసనగా వినూత్న నిరసన ద్వారా షేక్ రబ్బానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ఇచ్చిన మాట కొరకు స్థాపించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నందు పార్టీ జెండాను ఎగరవేసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కష్టాలు మాకు కొత్త ఏం కాదు. పోరాటాలు కొత్త కాదు. క్షేత్రస్థాయికి పోతాం. అన్ని సరి చేసుకొని ఒక నూతన ఉత్తేజంతో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పోరాటం చేసి వైయస్సార్ పార్టీ జెండా ఆంధ్రరాష్ట్రంలో రెపరెపలాడేటట్టు, ప్రజలకు న్యాయం జరిగేటట్టు, మా రాజకీయ ప్రయాణం ఉంటుందన్నారు.

## ప్రమాదకరంగా పోర్టుకో



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మున్సిపల్ ఆఫీస్ పోర్టుకో కులాటానికి సిద్ధంగా ఉంది. మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న రెవిన్యూ విభాగం ముఖద్వారం



స్లాబ్ పెచ్చులూడిపోయి తెగలు కనపడుతుంది. ప్రతినిత్యం ప్రజలు ఇంటి పన్నులు నీటి పన్నులు వివిధ సేవలకు సంబంధించిన పనులు కట్టటానికి మరియు జననా మరణ దోపత్రాల పొందటానికి ఆ బిల్డింగ్ లోకి వెళుతూ ఉంటారు. ఫోర్ట్కోకి వీలైతే వర్మత్తులు చేయించి, లేకపోతే కూల్చివేసి ఎటువంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు.



## ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రావాలి

### - తప్పుడు వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కూటమికి ప్రజలు బుద్ధి చెబుతారు

### - మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

**మంగళగిరి మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మీడియాతో ఇంచార్జీ వేమారెడ్డి మాట్లాడుతూ.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంది, ప్రజల కోసం పనిచేస్తూనే ఉంద న్నారు. అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధిని అందించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడం, దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు గద్దె ఎక్కినుండి అబద్ధాలు చెప్పటమే పనిగా పెట్టుకున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలన్నీ నేను వస్తే డబల్ చేసి ఇస్తానని అబద్ధపు వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చకుండా తుంగలో తొక్కి ప్రజలను పూర్తిగా మోసం చేస్తుంది. కూటమి ప్రభుత్వం.

విద్యార్థులకు ప్రతినెల 3000 రూపా యలు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన విద్యార్థులు ,నిరు ద్యోగులన కోసమే ఈ ఫీజు పోరు కార్యక్రమం చేపట్టాం త్వరలోనే కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకి ప్రజలందరూ గుణపాఠం చెబుతారు అన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా మంగళగిరిలో
# 100 పడకల హాస్పటల్ నిర్మాణం

**దేశంలోనే అత్యుత్తమంగా నిర్మాణాలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశం**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి కార్పొరేట్ హాస్పటల్ కు దీటుగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... శంకుస్థాపన రోజు నుండి ఏడాదిలోగా పనులు పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలని అన్నారు. మంగళగిరి హాస్పటల్ నిర్మాణం దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా చేపట్టాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గ నలుమూలల నుంచి హాస్పటల్ కు వచ్చే పేషెంట్లు, వారి బంధువులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర రోగులకు అవసరమైన లిఫ్ట్ సదుపాయం, విశాలమైన వాహనాల పార్కింగ్ ఉండాలని సూచించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి 1,14,075 చదరపు అడుగుల్లో విశాలంగా ఈ హాస్పటల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న ఆసుపత్రుల తరహాలో నిర్మాణాలు చేపట్టాలి. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కు సౌకర్యవంతంగా ఉండేలా జోన్లు ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ అధినేత భార్గవ్, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సిండికేట్‌గా మారి సినిమా చూపిస్తున్నారు

- హద్దులు దాటి షాపుల నిర్వహణ
- అనధికార పర్మిట్ రూములు
- అయోమయంలో బార్ అండ్ రెస్టారెంట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ధరల పెంపుతో ఇబ్బంది పడుతున్న మందుబాబులు
- పుట్టగొడుగుల బెల్ట్ షాపులు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రతి వైన్ షాప్ కి అనధికార పర్మిట్ రూములు ఉన్నాయి. బార్లను తలదన్నేలా వైన్ షాపులు తయారయ్యాయి అంటే అతిశయోక్తి కాదు. వైన్ షాప్ ముందు పక్కన ముందు బాబులు అనధికారికంగా మందు సేవిస్తూనే దర్శనమిస్తున్న ఘటనలు కోకొల్లలు. మరోపక్క వైన్ షాప్ ఓనర్లు అంత సిండికేట్ మద్యాన్ని పెంచి అమ్మడంతో మందు బాబులు గగ్గోలు పెడుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం ఎక్కువ ధరకు మధ్య నమ్మితే జరిమానా వేస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎంత చెప్పినా, ఇప్పటికీ వ్యాపారస్తులు లో ఎటువంటి మార్పు లేదు. మరోపక్క వీటి మీద నిఘా ఉంచవలసిన ఎక్సైజ్ శాఖ చర్యలకు ఉపక్రమించక పోవడంతో యదేచ్ఛగా వ్యాపారాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మరోపక్క ఈ అనధికార పర్మిట్ రూముల వల్ల బార్ అండ్ రెస్టారెంట్ యజమానులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ వైన్ షాపులు, వైన్ షాపులు అనుబంధంగా నిర్వహిస్తున్న అక్రమ పర్మిట్ రూములు తొలగించి సామాన్య ప్రజలకు ఇబ్బంది కలక్కుండా చూడాలని కోరుకుంటున్నారు స్థానికులు. ప్రధాన రహదారుల పక్కనే వైన్ షాపులు, దగ్గరలోని పర్మిట్ రూము ఉండటంతో సామాన్య ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే ప్రతి గ్రామానికి రెండు మూడు బెల్ట్ షాపులు కుటీర పరిశ్రమల నడుపుతున్నారు కొందరు వ్యాపారస్తులు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు తగిన చర్యలు తీసుకొని అనధికార పర్మిట్ రూములు బెల్ట్ షాపులు తీయించాలని అంతేకాకుండా ప్రతి వైన్ షాప్ ముందు ధరల పట్టిక ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ – సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ – సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ – సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.